
andhrajyothy.com
# ఆంధ్రజ్యోతి
బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 28.8 • కనిష్ఠం 9.7
ఆదిలాబాద్ జిల్లా వార్తలు
5
గురువారం 20 నవంబరు 2025





చలిమంటలు కాచుకుంటున్న ప్రజలు

# హైవే రిస్క్



ఇటీవల రహదారిపై ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి లాక్కెళ్తున్న కంటైనర్ వాహనం

## రహదారిపై అడ్డగోలుగా వాహనాల పార్కింగ్

- వారం రోజుల్లోనే రెండు ప్రమాదాలు, ఒకరు మృతి
- నామమాత్రంగానే కనిపిస్తున్న హైవే పెట్రోలింగ్
- రహదారి నిర్మాణంలో అడుగడుగునా లోపాలు
- ప్రమాదాల నివారణకు రోడ్ సేఫ్టీ క్లబ్‌ల ఏర్పాటు
- హైవే అథారిటీ నిర్లక్ష్యంపై కరువవుతున్న చర్యలు



జిల్లా మీదుగా వెళ్తున్న 44వ జాతీయ రహదారి

ఆదిలాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : 44వ నేషనల్ హైవే హైరిస్క్‌గా మారుతుంది. నిత్యం ఎక్కడో ఓ చోట ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయి. గతకొద్ది రోజులుగా జరుగుతున్న వరుస ప్రమాదాలతో ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని రహదారిపై ప్రయాణం చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇంత జరుగుతున్న హైవే అథారిటీ అధికారులకు ఉలుకు పలుకు లేకుండానే పోతుంది.జిల్లా మీదుగా రహదారి సుమారుగా 85కి.మీల మేరవెళ్తుంది. రహదారిని ఆనుకుని ఉన్న నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్, మావల, బోరజ్ మండలాల పరిధిలో ప్రమాదాలు జరుగడంతో ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయి. జిల్లా మీదుగా నిత్యం ఉత్తర, దక్షిణ రాష్ర్టాలకు వేలాది వాహనాల రాకపోకలు సాగుతాయి. రహదారి నిర్మాణ కంపెనీలు భద్రత చర్యలను గాలికి వదిలేయడంతో రెప్పపాటులోనే ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోతున్నాయి. అందమైన నాలుగు వరుసల రహదారిని నిర్మించిన మితిమీరిన వేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌తో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గడిచిన వారం రోజుల్లోనే రహదారిపై జరిగిన రెండు ప్రమాదాలలో ఒకరు మృతి చెందగా ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. అలాగే ఇటీవల జరిగిన చేవేళ్ల బస్సు దుర్ఘటనతో జిల్లా పోలీసులు అప్రమత్తమై రహదారి పై ప్రమాదాలకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు చర్యలు చేపడుతున్నారు. అయితే నేషనల్ హైవే అథారిటీ అధికారులు పత్తా లేకుండానే పోవడంతో జిల్లా వాసులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### హైవేపై పత్తాలేని పెట్రోలింగ్

రహదారి భద్రత కోసం ఏర్పాటు చేసిన హైవే పెట్రోలింగ్ సిబ్బంది పత్తాలేకుండానే పోయారన్న విమర్శలు వస్తున్నాయి. మరమ్మత్తులు రావడంతో రహదారిపై రోజుల తరబడి వాహనాలను నిలిపి ఉంచిన సిబ్బంది తొలగించే ప్రయత్నం మాత్రం చేయడం లేదు. నిలిపి ఉంచిన వాహనాల వద్ద ఎలాంటి జాగ్రత్తలు చేపట్టక పోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. గత రాత్రి మావల మండలం పరిధిలోని దుబ్బగూడ ప్రాంతంలో నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాల పాలయ్యారు. అలాగే ఇటీవల ఓ వాహనదారున్ని ఢీకొట్టిన కంటైనర్ వాహనం సుమారుగా 3 నుంచి 4 కి.మీల వరకు వాహనాన్ని నిర్లక్ష్యంగా ఈడ్చుకెళ్లిన ఘటన జిల్లా లో కలకలం రేపుతుంది.ఇంత జరుగుతున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది పర్యవేక్షణ పూర్తిగా కొరవడుతుంది.ఎక్కడో ఓ చోట చెట్టు నీడన వాహనాన్ని నిలుపుకుని కాలక్షేపం చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. ఏదైనా వాహనం రాహదారిపై మరమ్మత్తులు చేపట్టాల్సి వస్తే తగు జాగ్రత్తలు, భద్రత చర్యలు చేపట్టాలి.కాని ఎక్కడ అలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్న దాఖలాలు కనిపించడం లేదు. కొన్ని గ్రామాల సమీపంలో ప్రమాదకరంగా

(తరువాయి 6వ పేజీలో....)

### అడ్డదిడ్డం.. అధ్వానం

రహదారి నిర్మాణ పనులను అడ్డదిడ్డం, అధ్వానంగా చేపట్టడంతో తరుచు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. చాలా చోట్ల సర్వీసు రోడ్లు లేక పోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. 20ఏళ్ల క్రితం రహదారి నిర్మాణ పనులను పూర్తి చేసిన ఇప్పుడిప్పుడే సర్వీసు రోడ్లను నిర్మిస్తున్నారు. గుడిహత్నూర్, మావల,ఇచ్చోడ పరిధిలో రహదారిని దాటుతుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి. జిల్లాలో 11 చోట్ల బ్లాక్ స్పాట్లు ప్రమాదకరంగా మారుతున్నాయి. అయిన అధికారులు ఎక్కడ భద్రత చర్యలు చేపట్టినట్లు కనిపించడం లేదు.జిల్లా పరిధిలోని రహదారి పై 5 చోట్ల మాత్రమే వాహనాల పార్కింగ్‌కు అనుమతి ఉంది. కాని హైవే అధికారుల నిర్లక్ష్యంతో రహదారి పై ట్రాఫిక్ నిబంధనలు పాటించడం లేదు. రోడ్డు పైననే అడ్డదిడ్డంగా భారీ వాహనాలను నిలుపడంతో ప్రయాణం ప్రమాదకరంగా మారుతుంది.

## గజగజ వణుకు..

- బజార్‌హత్నూర్‌లో అత్యల్పంగా 8.8 ఉష్ణోగ్రతలు నమోదు

ఆదిలాబాద్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : కొద్ది రోజులుగా చలి తీవ్రత పెరిగి పోవడంతో జనం గజగజ వణికి పోతున్నారు. ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ట ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోవడంతో చలి ప్రభావం కనిపిస్తుంది. బుధవారం జిల్లా సగటు గరిష్ట ఉష్ణోగ్రత 28.8 కాగా కనిష్టంగా 9.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే అత్యల్పంగా బజార్‌హత్నూర్‌లో 8.8 డిగ్రీలు, నేరడిగొండలో 9.0, భీంపూర్ మండలం అర్లి(టి)లో 9.2, తలమడుగులో 9.6, ఇచ్చోడలో 9.8, సాత్నాలలో 10.0, ఇంద్రవెల్లిలో 11.3 కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.జిల్లా వ్యాప్తంగా15 డిగ్రీల లోపే కనిష్ట ఉష్ణోగ్రతలు పడిపోయాయి. చాలా చోట్ల కనిష్ట ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడంతో చలి తీవ్రత పెరిగిపోతుంది. చలిప్రభావంతో వ్యవసాయ పనులు ముందుకు సాగడం లేదు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు ఆలస్యంగా ప్రారంభమవుతున్నాయి. ఉదయం తీవ్రమైన చలి కారణంగా పాఠశాలల సమయాన్ని మార్చాలంటూ విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్‌చేస్తున్నారు.



ఆదిలాబాద్ పరిసర ప్రాంతాల్లో రహదారి పై దట్టమైన పొగమంచు

### వణుకుతున్న వానరాలు



మంటలు కాస్తున్న వానరాలు

ఇచ్చోడ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : చలి తీవ్రత రోజురోజుకు పెరుగిపోతోంది. గజగజ వణికించేస్తోంది. మధ్యాహ్నం చల్లటి గాలులు వీస్తున్నాయి. రాత్రి వేళ చలి పంజా విసురుతోంది. వారం రోజులుగా పగటి, రాత్రి ఉష్ణోగ్రతలు క్రమంగా తగ్గుతుండడంతో చలి ప్రభావం అధికమవుతుంది. వానరాలు చలిని తట్టుకోలేక మంటలను కాచుకుంటున్నాయి. పలుచోట్ల వానరాలు చలిని భరించలేక భవనాల్లోని కీటికిలల్లో చలికి తలదాచుకుంటున్నాయి.



కప్పర్ల గ్రామంలో ట్రాక్టర్లను రిపేరు చేస్తున్న దృశ్యం

## ట్రాక్టర్లకు పెరిగిన గిరాకీ...

తాంసి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం రబీ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. పంట పొలాలను చదును చేసేందుకు కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. ఈ సంవత్సరం ఖరీఫ్ ఆదుకోకపోయినా కనీసం రబీలోనైనా తమ పంటలు పండించుకోవాలని రైతులు నానా తంటాలు పడుతున్నారు. ప్రస్తుతం రబీ పనుల సాగు ముమ్మరంగా కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ట్రాక్టర్లకు గిరాకి పెరిగిందని చెప్పవచ్చు. మరమ్మత్తుల కోసం ఏ రిపేరు సెంటర్ వద్ద చూసిన ట్రాక్టర్లే దర్శనమిస్తున్నాయి.

### ఓటరు జాబితా సవరణ



తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు జాబితాను పరిశీలిస్తున్న బీఎల్‌వోలు

బోథ్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం బీఎల్‌ఓలు ఓటరు జాబితాలను పరిశీలించారు. ఒకే కుటుంబానికి చెందిన వారు వేరు వేరు వార్డులలో ఉంటే వారిని ఒకే వార్డులోకి చేర్చేందుకు ఈ ప్రక్రియను చేపట్టారు. అంతేకాక ఓటరు జాబితాలో తప్పులు ఉంటే సవరించడం జరిగింది.

## పొగాకు రహిత పాఠశాల గుర్తింపు

నేరడిగొండ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): మండలంలోని సరస్వతి శిశు మందిర్ పాఠశాలను పొగాకు రహిత పాఠశాలగా గుర్తించడం జరిగిందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సైకాలజిస్ట్ శ్రీకాంత్ తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన పొగాకు రహిత యువతకై ప్రచారం 3.0లో భాగంగా బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ధూమపానం, పొగాకు ఉత్పత్తులు వాడకం మూలంగా కేన్సర్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడం నేరమన్నారు. కోట్పా చట్టం ప్రకారం మైనర్లకు పొగాకు ఉత్పత్తులు అమ్మడం, కొనిపించడం నేరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమం డీపీఎం గీతేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో విద్యార్థులు

## పండుగ వాతావరణంలో చీరల పంపిణీ



సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో చీరల పంపిణీని పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ శ్యామలాదేవి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఉన్నతాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి, మున్సిపల్ శాఖల అధికారులు కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ, జిల్లాలోని 13,612 స్వయం సహాయక సంఘాలకు చెందిన 1,48,052 మంది మహిళలకు చీరలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు.

## బాలల రక్షణ చట్టాలపై అవగాహన



ఇచ్చోడ కేజీబీవీలో ప్రతిజ్ఞ చేస్తున్న పాఠశాల విద్యార్థినులు

ఇచ్చోడ, నవంబరు, 19 (ఆంధ్రజ్యోతి) : బాలల రక్షణ చట్టాలపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని మహిళ శిశు సంక్షేమశాఖ జెండర్ స్పెషలిస్ట్ కృష్ణావేణి అన్నారు. ఈ సందర్భంగా చైల్డ్ మ్యారేజ్ 30 రోజుల క్యాంపెన్లో భాగంగా బుధవారం కేజీబీవీ పాఠశాలలోలో బాల్య వివాహ ముక్త్ భారత్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 14ఏళ్లలోపు బాలబాలికలతో పనులు చేయిస్తే యజమానులు, బాల్యవివాహాలు చేస్తే తల్లిదండ్రులు, పెళ్లి పందిరి కింద ఉన్న బంధువులు, పురోహితులు కూడా శిక్షార్హులేనని వివరించారు. ఇంటా బయట బాలబాలికలకు ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే 1098 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలన్నారు.

## గుడ్డు ధర వెరీ బ్యాడ్

- అతివృష్టితో పెరిగిన కూరగాయల ధరలు



ఉట్నూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): గుడ్డు వెరి గుడ్డు అనేవారు కాని కోడిగుడ్డు అనేవారు కాని కోడిగుడ్డు ధరలు పెరుగుతున్న విధానం చూస్తుంటే వెరీ బ్యాడ్ అనుకుంటున్నారు. మాంసాహారం భుజించలేని సామాన్యులకు గుడ్లు అందుబాటులో ఉండేవి. కాని గుడ్డు ధర ఉన్నట్టు ఉండి అమాంతంగా పెరిగి పోతుండడంతో చికెన్ ధరలకు చేరుకుంటుంది. జిల్లాలో కోడిగుడ్డు రిటైల్ ధర గత కొన్ని రోజుల కింద రూ.5 నుంచి రూ.6.50 వరకు ఉండగా ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.8కి చేరిపోయింది.

### సామాన్యుల దుస్థితి..



గత వర్షాకాలంలో కనివిని ఎరుగని రీతిలో వర్షాలు కురిశాయి. కురిసిన అతివృష్టితో కూరగాయలు అంతంత మాత్రమే అందుబాటులోకి వస్తుండడంతో కూరగాయల ధరలు భారీగా పెరుగుతున్నాయి. కిలో టమోటా రూ.50కాగా వంకాయలు కిలో రూ.120, బీరకాయలు రూ.100, దొండకాయలు కిలో రూ.80, సోరకాయలు ఒక్కొటి రూ.30 నుంచి రూ.50కి, ఆకుకూరలు ఒక కట్ట రూ.20 నుంచి రూ. 30కి విక్రయిస్తున్నారు. కూరగాయల ధరలతో సమానంగా కోడిగుడ్డు ధర పెరగడంతో సామాన్యుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. శాకాహారం తినాలన్న ఆకాంక్షను తగ్గించుకోవడంతో పాటు గుడ్డు ధర కూడా పెరిగి పోవడంతో చికెన్ కొనుక్కుంటే మేలని ప్రజలు భావిస్తున్నారు.

## రబీ సాగుకు రైతులు సన్నద్ధం

- రబీపై అన్నదాతలు ఆశలు



పంటలు వేసేందుకు భూమిని చదును చేసిన దృశ్యం

తాంసి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ ఆదుకోకపోయినా కనీసం రబీతోనైనా తమ కష్టాలు తీరుతాయని గంపెడాశతో రబీ సాగుకు రైతాంగం సన్నద్ధమవుతోంది. గడిచిన ఖరీఫ్‌లో రైతులకు నష్టంతో పాటు కష్టాలు ఎదురయ్యాయి. ఒ కపక్క దిగుబడులు రాక మరోపక్క గిట్టుబాటు లేక రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కష్టాలు, నష్టాలు పక్కనపెట్టి రబీ సాగుకు సై అంటున్నారు. తాంసి మండలంలో ఈ ఏడాది సుమారు 20 వేల ఎకరాలలో రబీ పంటలు సాగు కానున్నాయి. ఈ పాటికే కొంతమంది రైతులు జొన్న, మొక్కజొన్న, శనగ పంటలను వేశారు. ఇంకా వేసేందుకు పత్తిని తొలగిస్తున్నారు. గతంలో కంటే ఈ సంవత్సరం జొన్న, మొక్కజొన్న సాగు విస్తీర్ణం భారీగా పె రిగే అవకాశాలు ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.

## బాల్య వివాహాల నియంత్రణకు కృషి



విద్యార్థులతో కలిసి వాల్ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని డీసీపీఓ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బుధవారం ష్యూర్ ఎజ్జీవో ఆధ్వర్యంలో కలెక్టర్ ఆదేశాల మేరకు గర్ల్స్ హైస్కూల్లో బాల్య వివాహలపై అవగాహన, చట్టాలు, టోల్ ఫ్రీ నంబర్‌లు కనిపించేల వాల్ పెయింటింగ్ వేశారు. విద్యార్థులు, ఎన్జీవో ప్రతినిధులతో కలిసి ఆయన కూడా పెయింటింగ్ వేశారు. బాల్య వివాహ్ ముక్త్‌లో భాగంగా అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని డీసీపీవో రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. బాల్య వివాహాలు జరిపిస్తే శిక్షలు, జరిమనాలు, ఎవరిని సంప్రదించాలని తదితర వాటిని తెలియజేస్తూ ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో వాల్ పెయింటింగ్ వేస్తున్నారని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ముఖ్యంగా ఆరోగ్య పాఠశాలలో వాటిని వేయడం జరుగుతుందన్నారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన 1098కు కాల్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం అశోక్ కుమార్, ఉపాధ్యాయులు వెంకటరమణ, శ్రీహరి, ష్యూర్ ఎన్జీవో జిల్లా కోఆర్డినేటర్ వినోద్ కిల్లరే, ఫీల్డ్ సూపర్‌వైజర్ సంపత్ కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

నేరడిగొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం లాంటిదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తన నివాసంలో బోథ్ మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన లాలి బాయి జాదవ్‌కు 13,500 వేల రూపాయల చెక్కును వారికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం చేయించుకునేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఏంతో దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు దేవేందర్ రెడ్డి, కైలాస్, వెంకట రమణ, సురేందర్, గులాబ్ తదితరులు ఉన్నారు.

# మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి



హస్నాపూర్‌లో ఇందిరాగాంధీ జయంతి నిర్వహిస్తున్న దృశ్యం



భైంసాలో నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి తదితరులు



ఉట్నూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...

మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె ప్రధానిగా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులను గుర్తుచేసుకున్నారు. ప్రవేశపెట్టిన పథకాలను గురించి ప్రజలకు వివరించారు. - నెట్‌వర్క్, ఆంధ్రజ్యోతి



ఆదిలాబాద్‌లో నివాళి అర్పిస్తున్న నేతలు



ఆదిలాబాద్‌లో...



నివాళులర్పిస్తున్న ఆడె వసంత్‌రావు

## హైవే.. హై రిస్క్

(5వ పేజీ తరువాయి)

పశువుల సంచారం, ఎడ్లబండ్లు, రోడ్డును దాటుతున్న పట్టించుకోవడం లేదు. ఎక్కువగా ఆటోలు, ద్విచక్ర వాహనాలే ప్రమాదాలకు గురవుతున్నాయి. దాబాహోటళ్ల వద్ద రహదారి పై అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

**450 రోడ్‌సేఫ్టీ క్లబ్‌లు...**

రహదారి ప్రమాదాల నివారణకు జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలను చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా 450 రోడ్‌సేఫ్టి క్లబ్‌లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు.ప్రజల సహకారంతో ప్రమాదాల నివారణకు అడ్డుకట్ట వేసే ప్రయత్నం చేస్తున్నారు. జాతీయ రహదారి పై ఉన్న దాబా, పెట్రోల్‌బంక్, రిపేర్‌షాపులతో రోడ్‌సేఫ్టి క్లబ్‌ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. అలాగే రహదారి వెంట ఉన్న ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో రోడ్‌సేఫ్టి క్లబ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. సభ్యులకు రోడ్డు నియమ నిబంధనలు ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స పై అవగాహన కల్పించనున్నారు. జిల్లా వ్యాప్తంగా 100 ప్రథమ చికిత్స కిట్‌లను రోడ్‌సేఫ్టి క్లబ్ సభ్యులకు అందజేయనున్నారు. 30శాతం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా పోలీసులు ముందుకెళ్తున్నారు. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నారు.అయితే రోడ్డు భద్రత పై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేషనల్ హైవే అథారిటి అధికారుల పై చర్యలు చేపట్టకపోవడం పై తీవ్రవిమర్శలు వ్యక్తమవుతున్నాయి.

## లోపాలను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్ పర్యటన



సమావేశంలో మాట్లాడుతున్న ఆడె గజేందర్

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత ఆదిలాబాద్ పర్యటనలో బీఆర్ఎస్‌కు చేసిన డ్యామేజ్‌ని కవర్ చేసేందుకే ఆదిలాబాద్‌లో కేటీఆర్ పర్యటన చేశారని బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడె గజేందర్ అన్నారు. బుధవారం కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో శ్రేణులతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. తాను వస్తున్నానని తెలిసి మార్కెట్ బంద్ పెట్టారని కేటీఆర్ కనీస అవగాహన లేకుండా మాట్లాడారని విమర్శించారు. రాష్ట్ర జిన్నింగ్ యజమానుల పిలుపు మేరకు మార్కెట్ బంద్ అయింది కాని కేటీఆర్ కోసం మార్కెట్ బంద్ కాలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుల శ్రేయస్సు గాలికొదిలేసి.. ఇప్పుడు రైతుల సంక్షేమమంటూ మాట్లాడటం, వారిపై లేని ప్రేమను ఒలకబోయడం విడ్డూరంగా ఉందన్నారు. సమావేశంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజా రెడ్డి, గిమ్మ సంతోష్ రావు, లోక ప్రవీణ్ రెడ్డి, రంగినేని శాంతన్ రావు,బండారి సతీష్, రఫీఖ్, జాఫర్ అహ్మద్,డేరా కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తం బాలేరావుకు నేతాజీ అవార్డు



మాజీ జడ్పీటీసీ ఉత్తంబాలేరావును సన్మానిస్తున్న మాజీ ఎమ్మెల్యే

తానూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : తానూర్ మండల మాజీ జడ్పీటీసీ ఉత్తంభాలేరావు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జాతీయ అవార్డు అందుకున్నారు. విశాఖపట్నంలోని డాక్టర్ చిన్నారావుకు వెల్ఫేర్ స్వచ్ఛంద సేవాసంస్థ ప్రతియేటా వివిధ రంగాల్లో కృషి చేస్తుంది. ఎనిమిదో వార్షికోత్సవ సందర్భంగా విద్యా, సైన్సు సాహిత్యం, సామాజిక సేవా రంగాల్లో కృషిచేస్తున్న వారిని గుర్తిస్తూ వివిధ రకాల అవార్డులతో సన్మానించారు. ఇందులో భాగంగానే ఉత్తంభాలేరావు చేసిన సేవలను గుర్తించి అవార్డును అందజేశారు. దీంతో మండలవాసులు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ఉత్తంబాలేరావును సన్మానించి అభినందించారు.

## ఆదిలాబాద్ కలెక్టర్‌కు ఘన స్వాగతం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జల సంరక్షణలో ఆదర్శంగా నిలిచి రాష్ట్రపతి అవార్డును అందుకున్న కలెక్టర్ రాజర్షిషా బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌లు శ్యామల దేవి, సోమ రాజేశ్వర్ పూలమొక్కలు అందించి ఘన స్వాగతం పాలికారు. అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థులు భారీగా చేరుకుని కలెక్టర్‌ను అభినందించారు. స్థానిక ఆఫీసర్స్ క్లబ్ నుంచి క్యాంప్ కార్యాలయం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. గుస్సాడి నృత్యాలు, బతుకమ్మ, బోనాల నృత్యాలు, మహిళల సందడి, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడంతో సందడి వాతావరణం నెలకొంది. కలెక్టర్ దంపతులు ర్యాలీలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... జాతీయ పురస్కారం వ్యక్తిగతంగా తనది కాదని, మనందరి కృషి, నిబద్ధతకి వచ్చిన గుర్తింపు అని అన్నారు. ఆదిలాబాద్ ప్రజల ప్రేమ, సత్కారం తనకు అపారమైన ఉత్సాహాన్ని ఇచ్చిందని చెప్పారు. జిల్లాలో అమలైన రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు, చెరువుల పునరుద్ధరణ, లోతు దిద్దడం, వాటర్ స్మార్ట్ విలేజ్ కార్యక్రమాలు, గ్రామ జల్ కమిటీల భాగస్వామ్యం, పాఠశాల స్థాయిలో నీటి సంరక్షణ ప్రచారం వంటి విస్తృత చర్యల ఫలితంగానే ఈ జాతీయ గుర్తింపు లభించిందని వివరించారు. దక్షిణ జోనల్‌లో మొదటి స్థానం సాధించడం జిల్లాకు గర్వకారణమని, కేంద్రం ప్రకటించిన రూ. 2 కోట్లతో జల సంరక్షణలో మరిన్ని వినూత్న కార్యక్రమాలకు వినియోగిస్తామని తెలిపారు.



కలెక్టర్‌కు ఘన స్వాగతం పలుకుతున్న విద్యార్థులు, అధికారులు



ర్యాలీలో ఉత్సాహంగా నృత్యం చేస్తున్న కలెక్టర్ దంపతులు

## రిమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్‌కు సన్మానం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొందిన సిరాజోద్దీన్‌ను దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల రిమ్స్ కళాశాలలో ఏఓగా విధులు నిర్వహించి ఏడీగా ఆయన ఉద్యోగోన్నతి పొందారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతపదవులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రిమ్స్ ఆస్పత్రి కార్యాలయ సూపరిండెంట్ గోపి, మహేందర్, సీనియర్ అసిస్టెంట్స్ రోహిత్ సింగ్, అభిషేక్, ఆఫీస్ సిబ్బంది నరేష్, బండా శ్రీనివాస్, విక్రమ్ మమత, పద్మ హేమలత రాజేశ్వర్, రాజేశ్వరి, మహేందర్ పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయలు పాటించాలి



పూజా కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రతినిధులు

భైంసా, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మహిళలందరూ అచార వ్యవహారాలకు అనుగుణంగా నడుచుకుంటూ తమ పిల్లల సంస్కృతి, సంప్రదాయాలను పాటించేలా తీర్చిదిద్దాలని మహిళా శక్తి సంఘం భైంసా అధ్యక్షురాలు బాజనొల్ల కవిత పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని కిసాన్‌గల్లి శిశుమందిర్‌లో జరిగిన మహిళా శక్తి సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆధునికత, పాశ్చాత్యధోరణి విధానాల మూలంగా సనాతనమైన ఆచారవ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయలు దెబ్బతింటున్నాయని వెల్లడించారు. మహిళందరూ చైతన్యవంతులై సనాతనమైన ధర్మానికి అనుగుణంగా నడుచుకోవాలన్నారు. సమావేశానికి ముఖ్యఅతిథులుగా పల్సి పద్మ, అనురాధలు హాజరవగా కిసాన్‌గల్లి కాలనీ పరిధిలోని మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## సోయా కొనుగోలు కేంద్రాన్ని పునఃప్రారంభించాలని వినతి



ముథోల్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు

ముథోల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : సోయా కొనుగోలు కేంద్రాలను వెంటనే పునః ప్రారంభించాలని కోరుతూ రైతులు బుధవారం ముథోల్ తహసీల్దార్ శ్రీలతకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో 16న ప్రారంభించిన సోయా కొనుగోలు కేంద్రం, లారీలు పీఏసీఎస్ వద్ద సమయానికి రాకపోవడంతో కేవలం మూడురోజులకే నిలిపివేశామని రైతులు పేర్కొన్నారు. దీంతో ముథోల్, విఠ్ఠోలి, విఠ్ఠోలి తండా, తరోడా, సరస్వతి నగర్, రాంటెక్, ముద్గల్, ఆష్టా, టాక్లీ, సహా పరిసర గ్రామాల రైతులకు జనవరి వరకు టోకెన్‌లు ఇచ్చారన్నారు. దీంతో తీవ్రఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పంటకోత పూర్తయి టోకెన్లు తీసుకున్న రైతులు కొనుగోలు నిలిచిపోవడంతో ఆందోళనలో ఉన్నారని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంపై రైతులు నమ్మకం ఉంచి ఎదురుచూస్తున్నారని తెలిపారు. రైతుల ప్రయోజనం దృష్ట్యా సోయా కొనుగోలు కేంద్రాన్ని వెంటనే తిరిగి ప్రారంభించడంతో పాటు లారీలు సమయానికి అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని వారు తహసీల్దార్‌ను కోరారు. ముథోల్ మండల కేంద్రంలోని పీఏసీఎస్ సెంటర్ నుంచి 13వ తేదీన 735 బ్యాగులు (50 కిలోల చొప్పున) సోయాబీన్ బోధన్ గోడౌన్‌కు పంపించగా, గోడౌన్ ఎన్ఏఎఫ్ఈడీ అధికారులు సోయా నలుపు రంగులో ఉందని, బాగాలేదని లారీ లోడును 18వ తేదీ రోజున తిరిగి ముథోల్‌కు పంపించారు. గోదాం నిండిపోవడంతో పాటు సమయంకు లారీలు రాకపోవడంతో ప్రస్తుతం తాత్కాలికంగా కొనుగోలు కేంద్రంలో సోయా కొనుగోలు నిలిపివేశామని పీఏసీఎస్ అధికారులు తెలిపారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన వారిలో మండల కిసాన్ సంఘ్ అధ్యక్షుడు జంబుల సాయి ప్రసాద్, రైతులు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు టై , బెల్టు అందజేత



విద్యార్థులకు టైబెల్టులను పంపిణీ చేస్తున్న దృశ్యం

కుభీర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నిగ్వా పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ చైర్మన్ కడారి నరేష్ సహకారంతో రూ.10వేల విలువ గల టై, బెల్టు, ఐడీకార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి సార్. విజయ్‌కుమార్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థల పాత్ర కీలకమని, సమాజ భాగస్వామ్యంతోనే పాఠశాలలు బలోపేతం అవుతాయని, తమ వంతుగా సహకారం అందిస్తున్న స్వచ్ఛంద సంస్థ పాత్రల అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు నాంపల్లి నాగభూషణ్, తపస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జిలకరి రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూప, ఉపాధ్యాయులున్నారు.

## మహనీయుల బాటలో నడవాలి

● బోరంచు శ్రీకాంత్‌రెడ్డి



మావలలో ఇందిరాగాంధీ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బోరంచు

మావల, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): దేశ అభివృద్ధికి బంగారు బాటలు వేసిన ఇందిరాగాంధీ సేవలు దేశం ఎన్నటికీ మరువలేనివి. తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మావలలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంను నిర్వహించారు. ఈ మేరకు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వర్గీయ ఇందిరా గాంధీ దేశ ప్రధానిగా చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను గుర్తుచేసుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో అనేక సంస్కరణలు చేసి ప్రజాహిత నిర్ణయాలు తీసుకొని ఈ దేశ ప్రజలకు అమ్మగా ఇందిరా గాంధీ చిరస్మరణీయమని అన్నారు. నాలుగుసార్లు ప్రధానిగా పనిచేసిన మొట్టమొదటి మహిళా ప్రధాన మంత్రిగా ఇందిరాగాంధీ పేదరిక నిర్మూలన, బ్యాంకుల జాతీయకరణ వంటి ఎన్నో సాహసోపేత నిర్ణయాలను తీసుకోవడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో మావల మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, ఎన్ఎస్‌యూఐ మండల్ అధ్యక్షులు మరసుకోలా గౌతమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్, టౌన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్‌కే అలీమ్, మాజీ కో - ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, సీనియర్ నాయకులు రెండ్ల రాజన్న, కొరటి ప్రభాకర్, రహీమ్ ఖాన్ పాల్గొన్నారు.

## ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి



ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం



శిశు మందిర్‌లో ఝాన్సీ రాణి వేషధారణతో జయంతి వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

భైంసా రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):మండలంలోని చుచుంద్, మాంజ్రి గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో వీర నారి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని పురస్కరించుకొని స్త్రీ శక్తి దివస్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రధానోపాధ్యాయులు పి. సురేష్ మాట్లాడుతూ... విద్యార్థులు దేశ భక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యా యులు పండరి, జి.రాజేశ్వర్, ఆర్, రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**భైంసా :** ధీరోత్తమురాలైన ఝాన్సీరాణి పోరాటస్ఫూర్తిని యువతులు ఆదర్శంగా తీసుకొని మార్గదర్శకంగా ముందుకు సాగాలని భైంసా గుజ్రిగల్లి శ్రీ సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయులు శ్రీరాముల గంగాధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఝాన్సీరాణి జయంతిని పురస్కరించుకొని పాఠశాలలో జరిగిన జయం తి వేడుకల్లో మాట్లాడారు. భారత స్వాతంత్ర్య సంగ్రామములో ఝాన్సీ రాణి అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి బలిదానం చెంది వీరవనితగా ఖ్యాతికెక్కిందని పేర్కొన్నారు. ఝాన్సీ రాణి త్యాగం, ధైర్యం, పోరా ట స్ఫూర్తిని నేటి మహిళలు, యువతులు ఆదర్శంగా తీసుకొని సామాజికంగా వ్యవహరించాలన్నారు. సమాజంలో జరుగుతున్న వివక్ష తను, దురాఘాతాలను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. వీర వనితలకు సంబంధించిన జీవితచరిత్రను పాఠ్యపుస్తకాలలో చేర్పిస్తే ప్రయో జనకరంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఝాన్సీరాణి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పలువురు విద్యార్థిను లు ఝాన్సీరాణి వేషదారణతో పాల్గొని అమె జీవిత చరిత్రను వివరిం చారు.

**తానూర్ :** మండలంలోని భోసి శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో బుధవారం ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రాణి లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు బండారి దత్తాత్రి విద్యార్థులకు ఝాన్సీ రాణి గొప్పతనాన్ని వివరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీధర్

తానూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సింగన్‌గావ్ గ్రామంలో బుధవారం ఎంపీడీవో శ్రీధర్ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరయిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ అనంత విశ్వేశ్వరరావు, గ్రామ కార్యదర్శి ఉన్నారు.

## స్వామి వివేకానంద జీవిత చరిత్ర ఆదర్శనీయం

ఆదిలాబాద్ టౌన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : స్వామి వివేకానంద జీవిత చరిత్ర, సందేశాలను నేటి తరం యువతకు తెలియజేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈఓ రాజేశ్వర్ అన్నారు. జాతీయ యువజనుల దినోత్సవం, స్వామి వివేకానంద 164వ జయంతిని పురస్కరించుకుని శ్రీరామకృష్ణసేవ సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో నిర్వహించే పోటీలకు సంబంధించిన పోస్టర్లను బుధవారం ఆయన చాంబర్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇన్‌చార్జి డీఈఓ రాజేశ్వర్ మాట్లాడుతూ... స్వామివివేకానంద జీవితసందేశంపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. పోటీల ద్వారా స్వామి వివేకానంద జీవిత చరిత్ర తెలుసుకోవచ్చని, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సేవ సమితి ప్రధాన కార్యదర్శి కోరెడ్డి లెనిన్, సభ్యులు లంక హన్మండ్లు, గంద్రత్సాయి, గణేష్ పాల్గొన్నారు.

## పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలి



సెంటర్‌ను సందర్శించిన జిల్లా ఇమ్యూనైజేషన్ ప్రోగ్రామ్ అధికారి

ఇంద్రవెల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): చిన్న పిల్లలందరికీ వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని జిల్లా ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వైసి శ్రీనివాస్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని భీంనగర్ కాలనీలోని వ్యాక్సినేషన్ సెంటర్‌ను ఆయన సందర్శించారు. ఈ మేరకు ఆయన ఏఎన్ఎం లక్ష్మికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలకు వ్యాధి నిరోధిక టీకాలు వేయాలని సూచించారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నవజాత శిశువుల గురించి ఈ నెల రోజుల్లో డెలివరీ అయిన మహిళలకు, శిశువులకు పరీక్షించి నిమోనియా, జ్వరం, దగ్గు, జలుబు, శ్వాస తీసుకునే ఇబ్బంది ఉన్న పిల్లలకు వెంటనే పరీక్షించి రిమ్స్‌కు రిఫేర్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యురాలు డాక్టర్ పూజిత, హెల్త్ సూపర్ వైజర్ పవార్ సురేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



బాసరలో మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ జానకీ షర్మిల

# శాంతి భద్రతల పరిరక్షణే ముఖ్యం

- ఎస్పీ జానకీ షర్మిల
- బాసరలో శాంతి విఘాతం కలిగించిన వారిపై నలుగురిపై కేసులు నమోదు

బాసర, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బాసర పుణ్యక్షేత్రంలో శాంతి భద్రతల పరిరక్షనే తమ ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ జానకీ షర్మిల స్పష్టం చేశారు. బుధవారం బాసర పోలీస్టేషన్‌లో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం బాసర ప్రశాంతంగా ఉందని , ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని కోరారు.

**సోషల్ మీడియాలో రూమర్స్ నమ్మొద్దు**

ఎస్పీ జానీకీ షర్మిల ముఖ్యంగా సోషల్ మీడియా వినియోగదారులకు కీలక సూచలు చేశారు. సోషల్ మీడియాలో వచ్చే అవాస్తవ వీడియోలు, రూమర్స్‌ను ప్రజలు ఏమాత్రం నమ్మవద్దని కోరారు. ఎవరూ కూడా ఇలాంటి తప్పుడు సమాచారాన్ని షేర్ చేయవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరు సంయామనం పాటించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

**రీల్స్, లైక్‌ల కోసం పోస్ట్ చేయొద్దు**

యువత సోషల్‌మీడియాలో వ్యూస్ లైక్‌ల కోసం రీల్స్ చేసి పోస్ట్ చేయవద్దని ఎస్పీ గట్టిగా హెచ్చరించారు. వ్యూస్, లైక్‌ల కోసం తప్పుడు రీల్స్ చేసి పోస్ట్ చేస్తే కేసులలో ఇరుక్కునే ప్రమాదం ఉంటుంది. యువత తమ జీవితాన్ని స్పాయిల్ చేసుకోవద్దు అని ఎస్పీ కోరారు.

**నలుగురిపై కేసు నమోదు...**

శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకు గానుఇప్పటి వరకు ఇరు వర్గాలపై నలుగురిపై కేసులు నమోదు చేశామని ఎస్పీ జానకీ షర్మిల వెల్లడించారు. బాసరలో శాంతియుత వాతావరణం కొనసాగడానికి అందరూ సహకరించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్‌సీఐ మల్లేష్ తదితరులున్నారు

## అట్టహాసంగా 69వ జిల్లా స్థాయి అండర్ - 17 ఖోఖో పోటీలు ప్రారంభం



అండర్- 17 జిల్లా స్థాయి పోటీలు ప్రారంభిస్తున్న ఎస్సై, ఎంఈవో

లక్ష్మణచాంద, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్- 17 బాల బాలికల నిర్మల్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలు నిర్వహించారు. స్థానిక ఎస్సై శ్రీనివాస్, ఎంఈవో అశోక్ వర్మ ముఖ్య అతిథులుగా హాజరై పోటీలు ప్రారంభించారు. ఎంపికైన క్రీడాకారులను ఎస్సై శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్‌గౌడ్, పేట జిల్లా అధ్యక్షులు అంబాజీ, లక్ష్మణచాంద ప్రధానోపాధ్యాయులు రాజు నాయక్, కార్యదర్శి డేవిడ్, వ్యాయామ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన మునిపెల్లి బాలిక



నవీన కుమారి

లక్ష్మణచాంద, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మునిపెల్లి గ్రామానికి చెందిన సంగెం నవీన కుమారి అనే బాలిక అండర్- 17 బాలికల జిల్లా స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైంది. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ బాలికల 69వ జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈబాలిక జిల్లా స్థాయి జట్టుకు ఎంపిక కావడం పట్ల తల్లిదండ్రులతో పాటు పలువురు అభినం దించారు. కాగా ఈ బాలిక గతంలో అండర్- 16 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావటం ఇది రెండోసారి కావడం గ్రామానికే గర్వకా రణం. ఈ బాలిక బెస్ట్ అవైలబుల్ ప్రభుత్వ పతకంలో ఎంపికై ప్రస్తుతం నిర్మల్‌లోని రవి హైస్కూల్‌లో చదువుతుండటం గమనార్హం.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్యను అందించాలి

- పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీ ఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సింగరి వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ విద్యాసంస్థల్లో పత్రిక ఎలక్ట్రానిక్ మీడియా పిల్లలకు పూర్తిగా ఉచిత విద్య అందించాలని జిల్లా విద్యాశాఖ నుంచి జీవో ఉన్నప్పటికీ కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అమలు పరచడం లేదు. దీనిపైన డీవో దృష్టి సాధించి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారి పిల్లలకు ఉచిత విద్య ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎన్ని ప్రభుత్వాలు మారినా పత్రిక విలేకరుల పిల్లలకు ఉచిత విద్య అందించలేకపోవడం చాలా బాధకరమన్నారు. సమాజంలో ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉండే పత్రిక విలేకరుల పిల్లలకు పూర్తి ఉచిత విద్యను అందించాలన్నారు. సమాజ అభివృద్ధిలో పత్రిక విలేకరుల పాత్ర పనితీరు ప్రధానమైందని, నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉండి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న అర్హులైన జర్నలిస్టు పిల్లలకు 100 శాతం రాయితీతో పూర్తిగా ఉచిత విద్యను అందించాలని కోరుతున్నాం.

# విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలి

- ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి అధికారి యువరాజ్ మర్మాట్



విద్యార్థులకు బోధన నేర్పిస్తున్న ఉట్నూర్ ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మాట్

నార్నూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి ఇన్‌చార్జి యువరాజ్ మర్మాట్ అన్నారు. బుధవారం నార్నూర్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలను (బాలుర), నార్నూర్ జూనియర్ కళాశాల, తాడిహత్నూర్ ఆశ్రమ పాఠశాలలను సందర్శించి రిజిస్టర్‌లు, తరగతిగదులు, ఆశ్రమ పాఠశాలలను మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించి నాణ్య మైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలుని ఆహారాన్ని అందించాలని, విద్యార్థులకు అవసర మైన ఐరన్, సీ విటమిన్ టాబ్లెట్లను అందించా లని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని తెలిపారు. దోమల వలన వ్యాపించే డెంగీ, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా జాగ్రత్త చర్యలు తీసుకో వాలని, వసతి గృహ పరిసరాల్లో నిత్యం పారిశుధ్య కార్య క్రమా లు చేపట్టాలని తెలి పారు. ప్రతిరోజు వం టశాల, స్టోర్ రూమ్, తాగు నీరు, మరుగు దొడ్లు శుభ్రంగా ఉండే లా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలి పారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పని సరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు.

నార్నూ ర్ జూనియర్‌కళాశాలలోలాంగ్ ఆట్ ఎంతమంది విద్యార్థులు ఉన్నారని ఉపాధ్యాయులను ప్రశ్నిం చి 100శాతం హాజరు ఉండాలని ఉపాధ్యాయులను సూచించారు. తాడిహత్నూర్ ఆశ్రమ పాఠ శాలలో పదో తరగతి సిలబస్ ఎంతవరకు జరి గిందని అడిగితెలుసుకుని పూర్తికా కుంటే త్వర గా పూర్తిచే యాలని తెలిపారు, అ లాగే నా ర్నూర్ కాటన్ మిల్లును సందర్శించి పత్తి యొక్క తేమ శాతంపై ఆరా తీసి ఎలాంటి అవాంఛ నీయాలు జరగకుండా పత్తి కొనుగోలు చేయా లని సూచిం చారు, నార్నూర్ తహసీల్దార్ కార్యా లయం తనిఖీ చేసి జరుగుతున్న స్కీము లు అందరికీ అంది విధంగా చూడాలని అధి కారు లకు ఆదేశించారు.కార్యక్రమంలో సంబం ధిత అధికారులు ఆదివాసీలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**వంటశాల శుభ్రంగా ఉంచాలి**

ప్రతిరోజు వంటశాల, స్టోర్ రూమ్, తాగు నీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని నార్నూర్ కాటన్ మిల్లును సందర్శించి పత్తి యొక్క తేమ శాతంపై ఆరా తీసి ఎలాంటి అవాంఛనీయాలు జరగకుండా పత్తి కొనుగోలు చేయాలని సూచించారు, నార్నూర్ తహసీల్దార్ కార్యాలయం తనిఖీ చేసి జరుగుతున్న స్కీము లు అందరికీ అందె విధంగా చూడాలని అధికారులు సూచించారు.



వివరాలను తెలుసుకుంటున్న యువరాజ్ మర్మాట్



పత్తి వివరాలను తెలుసుకుంటున్న అదనపు కలెక్టర్

## బజరంగ్ దళ్ ఖానాపూర్ పట్టణ శాఖ నూతన కమిటీ ఎన్నిక



బజరంగ్‌దళ్ ఖానాపూర్ పట్టణ శాఖ నాయకులతో జిల్లా నాయకులు

ఖానాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బజరంగ్ దళ్ ఖానాపూర్ పట్టణ శాఖ నూతన కమిటీ బుధవారం ఎన్నికైంది. పట్టణంలోని జంగల్ హనుమాన్ ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన బజరంగ్ దళ్ పట్టణ శాఖ సమావేశంలో పట్టణ సంయోజక్‌గా మల్కిరి సంజయ్, పట్టణ విద్యార్థి ప్రముఖ్‌గా ఎడ్ల సాయి ప్రణీత, పట్టణ బలోపాసన ప్రముఖ్‌గా లాండేరి రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయోజక్ కాశవేణి ప్రణయ్, జిల్లా విద్యార్థి ప్రముఖ్ తంగళ్‌పెల్లి రాజశేఖర్, జోగు లోకేష్, చిలుకూరి చంద్రశేఖర్, తాళ్ల భూమేష్, సాయి కుమార్, ప్రతాప్, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందన్ శివారులో పేకాట స్థావరంపై ఎస్సై మెరుపు దాడి

- రూ. 2,900లు స్వాధీనం

నర్సాపూర్(జి), నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : నిబంధనలకు విరుద్ధంగా పేకాట ఆడుతున్న స్థావరంపై నర్సాపూర్ పోలీసులు మెరుపు దాడి చేసి 8 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... బుధవారం సాయంత్రం నందన్ గ్రామ శివారులో కొంతమంది వ్యక్తులు గుట్టుగా పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైకి అందింది. సమాచారం అందుకున్న వెంటనే ఎస్సై తన సిబ్బందితో కలిసి ఆ ప్రాంతానికి చేరుకున్నారు. మెరుపు దాడి చేయగా అక్కడ పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులు పట్టుబడ్డారు. వారి వద్ద నుంచి మొత్తం రూ. 2,900ల నగదును స్వాధీనం చేసుకున్నారు. పేకాట ఆడుతున్న 8 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేశారు. ఈ స్థావరంలో ఎవరు పాల్గొంటున్నారు. దీని వెనుక ఎవరైనా కీలక వ్యక్తులు ఉన్నారా అనే కోణంలో పోలీసులు ప్రస్తుతం విచారణ చేపట్టినట్లు తెలిపారు. సమాజంలో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకోవడంలో నర్సాపూర్ పోలీసులు చురుకైన పాత్ర పోషిస్తున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. ప్రజలు కూడా ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్సై కోరారు.

## సబ్సిడీ పై వ్యవసాయ పరికరాలు

బోథ్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రైతులకు సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందించినట్లు మండల వ్యవసాయ అధికారి రవితేజ తెలిపారు. జనరల్ కేటగిరికి 201 యూనిట్లు ఎస్సీ, ఎస్టీలకు 36, 21గా కేటాయించడం జరిగిందన్నారు. బ్యాటరీ స్ప్రేలతో పాటు మానవీయంగా పని చేసే స్రేయారులు పవర్ స్ప్రేయర్లు సీడ్‌కం ఫెర్టిలైజర్ డ్రీల్ కల్టివేటర్ ఎంబీ నాగది కేస్ విల్ ప్రభుత్వం కేటాయించిన ప్రకారం అందివ్వడం జరుగుతుందన్నారు. అంతేకాక మొక్కజోన్న సెంటర్ పవర్ విడర్ బ్రష్‌కట్టర్ పవర్ టిల్లర్లు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. అయితే రైతు పేరు మీద భూమి నమోదు ఉండాలని దరఖాస్తుదారుడు పట్టాదారు పాస్‌బుక్ ఆధార్‌కార్డు ట్రాక్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు. సన్న చిన్నకారు మహిళ ఎస్సీ, ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ మిగతా వారికి 40శాతం సబ్సిడీ పై ఇవ్వడం జరుగుతుందన్నారు. ఆసక్తి గల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

## ఐటీడీఏ పీవోను కలిసిన టీపీసీసీ ఉపాధ్యక్షురాలు

ఉట్నూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ యువరాజ్‌మర్మాట్‌ను టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జీ ఆత్రంసుగుణ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీ, గిరిజన ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పీఓకు వివరించారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో తాగునీరు, రహదారుల అభివృద్ధి, గిరిజన గూడాల్లో ఉన్న మౌలిక వసతుల లోపాలపై ఆత్రం సుగుణ పీవో దృష్టికి తెచ్చి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల మౌలిక అవసరాల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ నాయకుడు జాదవ్‌సునీల్, విజయ, రాజేశ్వరి, పద్మ, జయమ్మ, విజయలక్ష్మి, అబిషేక్ తదితరులున్నారు.

## అద్దె ఎక్కువ కావడంతో షాపుల నిర్వహణకు ముందుకురాని వ్యాపారులు

బోథ్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): బోథ్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మించిన దుకాణాల సముదాయం నిరుపయోగంగా మారింది. సముదాయాలను నిర్మించిన మొదట్లో ఒక్కో దుకాణానికి వేలం రూ.6000 నుంచి రూ.10000 వరకు దుకాణాలను నిర్వహించేందుకు పలువురు వ్యాపారులు పోటీపడి అద్దెకు తీసుకున్నారు. అయితేక్రమ క్రమంగా గిరాకీలు లేక పోగా అద్దె సైతం అధికం కావడంతో పలువురు వ్యాపారులు తమ తమ దుకాణాలను ఖాళీ చేశారు. దీంతో పెద్ద మొత్తంలో దుకాణాలు లేక షెటర్లు నిరుపయోగంలో మారాయి.

**- ఏటా 10 శాతం అద్దె పెంపు...**

అసలే దుకాణాల నిర్వహణ కోసం అద్దెకు తీసుకునేందుకు ఎవరు ముందుకు రాకపోవడంతో ప్రత్యేక 10శాతం అద్దె పెంచుతు పోతున్నారు.దీంతో వేపర్లకు అద్దె చెల్లింపు భారంగా మారుతున్నదని అంటున్నారు.మార్కెటింగ్ అధికారులు ఈ విషయాన్ని ఆలోచించి తగు నిర్ణయం తీసుకుంటే మార్కెట్ కమిటీకి ఆదాయం సమకూరే అస్కారం ఉంది. లేకుంటే దుకాణాలు నిరుపయోగంగా మార్తాయని పలువురు పేర్కొంటున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు చర్చించి అద్దె తగ్గించినట్లయితే షాపులు తెరిచే అస్కారం ఉంది. లేకుంటే అద్దె గదులన్ని మూతపడే అస్కారం లేక పోలేదు.

## నేడు సాయిబాబా ఆలయంలో కార్తీక దీపోత్సవం

నిర్మల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : పట్టణ శివారులోని గండి రామన్న క్షేత్రంలో కొలువుదీరిన సాయిబాబా ఆలయంలో గురువారం కార్తీక దీపోత్సవాన్ని నిర్వహించనున్నట్లు సాయి దీక్ష సేవా సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం కార్తీక మాసం ముగింపు సందర్భంగా ఇక్కడి ఆలయంలో 11,116 దీపాలను వెలిగించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలను వెలిగించాలని కోరారు.

## పాఠశాలల సమయాలను మార్చండి

బోత్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): చలి తీవ్రత అధికంగా ఉన్నందున ప్రభుత్వం పాఠశాలల సమయాలను మార్చాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఉదయం పూట చలి తీవ్రత అధికంగా ఉండడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు జిల్లా అధికారులు ఈవిషయమై పరిశీలించి విద్యార్థుల ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి : ఆడె గజేందర్

నేరడిగొండ, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఆడె గజేందర్ అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడె గజేందర్ సమక్షంలో గుడిహత్నూర్ మండల బీఆర్ఎస్ నాయకుడు కాడే పీరాజి కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీలో చేరగా పార్టీకండువా కప్పి ఆడేగజేందర్ ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆడె శీల,నాయకులు సద్దాం,సోలంకిబివాజి, క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ఇంద్రవెల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): ఈనెల 26న ఇంద్రవెల్లిలో నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సోన్ కాంబ్లే జితేందర్ కోరారు. ఈ కార్యక్ర మంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి కాంబ్లే మారుతి, ఉపాధ్యక్షుడు సావంత్ రాజవర్ధన్, సమతా సైనిక్ దళ్ నాయకులు కాంబ్లే విక్రమ్, భీం ఆర్మీ మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం,పరత్‌వాగ్ దత్త, కాంబ్లే ఉత్తం, పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలను త్వరగా పూర్తి చేయాలి



ఇంకుడు గుంత నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో

ఇంద్రవెల్లి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): మన బడి మన నీరు కార్యక్రమం బాగంగా చేపట్టిన ఇంకుడు గుంతల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో జీవన్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జాధవ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి జాధవ్ హితేష్, తదితరులు పాల్గొన్నారు.

## క్రైం సమాచారం

### పోలీసు వాహనంతో పిచ్చి రీల్స్..ఇద్దరి అరెస్టు



పోలీసు వాహనంతో రీల్స్ చేస్తున్న యువకులు

ఆదిలాబాద్‌టౌన్,నవంబరు 19 (ఆంధ్రజ్యోతి):ప్రస్తుత కాలంలో సోషల్ మీడియానే నేటి యువతకు ప్రపంచం అయిపోయింది. సామాజిక మధ్యమాల్లో రీల్స్ పెట్టి పాపులర్ కావాలని వింతవింత పనులు చేసి ఇరుక్కుపోతున్నారు. సోషల్ మీడియా వైరల్ కోసం ఆదిలాబాద్ పట్టణంలోని ఖానాపూర్ చెందిన ఇద్దరు పోలీసు వాహనంతోనే రీల్స్ చేసి పోస్ట్ చేశారు. అది కాస్త వైరల్‌గా మారడంతో వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. విధుల్లో ఉన్న సిబ్బందిపై చర్యలకు ఎస్పీకి సిఫార్సు చేశారు. కాగా ఈకేసు విషయంలో వన్‌టౌన్ సీఐ సునీల్ కుమార్ మాట్లాడుతూ... ఆదివారం పెట్రోలింగ్ వాహనం ఓపెన్ డ్రింకింగ్ చేసే వారిని పట్టుకునేందుకు వాహనం పార్క్ చేసి లోపలికి వెళ్లినట్టు తెలిపారు. అదే సమయంలో ఖానాపూర్ కు చెందిన షేక్ ఫయాజ్ మరో మైనర్ బాలుడు ఇద్దరు కలిసి ఎలాంటి అనుమతి లేకుండా రీల్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారన్నారు. అది వైరల్ కావడంతో ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి అరెస్ట్ చేశామని తెలిపారు. పోలీసు వాహనంతో ఎవరైన ఎలాంటి రీల్స్, వీడియోలు చేసిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రీల్స్ చేసే సమయంలో పెట్రోలింగ్ లో ఉన్న సిబ్బందిపై శాఖ పరమైన చర్యలకు ఎస్పీకి సిఫార్సు చేయడం జరిగిందన్నారు.

### యువకుడి బలవన్మరణం

- రెండు నెలల వ్యవధిలో భర్త, కొడుకు మృతి

ఇచ్చోడ,నవంబరు, 19 (ఆంధ్రజ్యోతి) : ఒకే కుటుంబానికి చెందిన తండ్రి కొడుకు రెండు నెలల కాలంలోని మృతి చెందడంతో ఆ కుటుంబం లో విషాదం నెలకొంది. ఓ వైపు భర్త చనిపోయిన బాధ నుంచి తెరు కోకముందే తనకు అండగా నిలుస్తాడనుకున్న యువకుడు బలవన్మర ణా నికి పాల్పడడంతో ఆ తల్లి రోధన వర్ణానాతీతం. ఇచ్చోడ మండలంలోని అడేగామ(కె) గ్రామానికి చెందిన శేఖర్(21) అనే యువకుడు సోమవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. గమనించిన బంధువులు యువకుడిని ఆదిలాబాద్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడి తండ్రి రెండు నెలల క్రితం అరోగ్యం తో మృతి చెందాడు. అనాతికాలంలోనే భర్త కొడుకులు దూరమవ్వడంతో తల్లి రమ రోధన స్థానికులను కంటతడి పెట్టించింది.

### కడెంలో ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి



కృష్ణ(ఫైల్)

కడెం, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కడెం మండల కేంద్రానికి చెందిన పాలకుర్తి కృష్ణ(50) ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ప్ర మాదవశాత్తు కడెం ప్రాజెక్టు వద్ద కూర్చుని ఉండగా నీటిలో పడి గల్లంత య్యాడు. దీంతో అటువైపు వెళ్లిన స్థానికులు పోలీసులకు సమాచారం అం దించడంతో పోలీసులు, స్థానికులు ప్రాజెక్టులో గాలింపు చర్యలు చేపట్టగా మృతదేహం బయట పడింది. దీంతో కడెం ఎస్సై సాయి కిరణ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### యవత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

- యువత లక్ష్యంతో చదవాలి
- ఆన్‌లైన్ మోసాలకు గురికావొద్దు:ఎస్సై



విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తున్న మామడ పోలీసులు

మామడ, నవంబరు 19(ఆంధ్రజ్యోతి): యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మామడ ఎస్సైఅశోక్ అన్నారు.బుధవారం రోజున మామడ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సైబర్ క్రైమ్ నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా హ్యాకింగ్ వంటి ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా మండలంలోని స్థానిక బస్టాండ్‌లో ఆటోడ్రైవర్లకు రహదారి భద్రతపై స్థానిక పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీసులు మాట్లాడుతూ... డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకోవాలని సూచించారు. జాగ్రత్తగా డ్రైవ్ చేసి కుటుంబాలకు అండగా నిలవాలని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే కఠినచర్యలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,విద్యార్థులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

### సాక్షిని బెదిరించిన కేసులో ఒకరి అరెస్టు

ఆదిలాబాద్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : ఆదిలాబాద్ రూరల్ మండలంలోని మొల్లాల గుట్ట గ్రామానికి చెందిన కొడప మారు(30) అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై విష్ణువర్ధన్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే మూడు నెలల క్రితం పోక్సో కేసులో నిందితుడైన కొడప మారుకు సంబంధించిన కేసు కోర్టులో 15 రోజుల క్రితం ట్రాయల్స్‌కు రావడం జరిగింది. అదే కేసులో సాక్షి దాయిగూడ గ్రామానికి చెందిన భీంరావును సాక్ష్యం చెప్పొద్దని బలవంతం చేయడమే కాకుండా ఒకవేళ తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్తే చంపుతానని బెదిరించడంతో భీంరావు పోలీసులను ఆశ్రయించడం జరిగిందన్నారు. దీంతో సాక్షిని బెదిరించాడనే మరో కేసులో కొడప మారుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు.

## బాలుడి బలవన్మరణానికి కారకులైన వారిపై చర్యలేవి

▸▸ చాత్ర యువ సంఘర్షణ సమితి (సీవైఎస్ఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్



మాట్లాడుతున్న సంఘర్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్

నిర్మల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : బాలుడి బలవన్మరణానికి కారకులైన వారిపై చర్యలేవి అని చాత్ర యువ సంఘర్షణ సమితి (సీవైఎస్ఎస్) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శీతల్కర్ అరవింద్ అన్నారు. పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని ఖానాపూర్ మండలంలో గల మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు టీసీ ఇచ్చినందుకు ఆ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడడం జరిగింది. ఆ బాలుడు ఆత్మహత్యకు పాల్పడి ఇన్ని రోజులు అవుతున్నా బాధ్యులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవడానికి జిల్లా విద్యాశాఖ అధికారి మీనమేషాలు లెక్కించడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఈ ఘటనలో మొదటి నుంచి అనుమానాలు ఉన్నాయి. విద్యార్థికి టీసీ ఇచ్చి పంపడంతోనే అతను అవమానంగా భావిస్తూ ఆత్మహత్యకు పాల్పడ్డాడని విద్యార్థి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థుల భవిష్యత్తు విషయంలో గాని, భద్రత విషయంలో గాని చాలా జాగ్రత్తగా ఉండాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థికి సరైన కౌన్సెలింగ్ ఇవ్వాల్సింది. అదేవిధంగా వారి పేరెంట్స్‌ను పిలిపించి వారి సమక్షంలో మాట్లాడి ఉండాల్సింది. అప్పుడు వినకపోతే వాళ్ల తల్లి దండ్రుల సమక్షంలో టీసీ ఇవ్వాల్సి ఉండేది. కానీ ఉపాధ్యాయులు ఒంటెద్దు పోకడల వలే వారు అనుకున్నదే తడవుగా విద్యార్థికి టీసీ ఇచ్చి పంపించడం జరిగింది. ఆ పాఠశాల ఉపాధ్యాయులు సంఘటన పట్ల ఏమాత్రం జాగ్రత్తగా ఉన్న ఈ దురదృష్ట సంఘటన జరిగి ఉండేది కాదు. సంఘటన జరిగి ఇన్ని రోజులు గడుస్తున్నా సంబంధిత మండల విద్యాశాఖ అధికారి గాని జిల్లా విద్యాశాఖ అధికారి గాని ఆ పాఠశాలను సందర్శించినట్టు వార్తలు రాలేదు. జిల్లా విద్యా శాఖ అధికారి పాఠశాలకు సందర్శించక పోవడానికి కారణాలు ఏంటి అనేది అందరికీ తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అదేవిధంగా విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఎలాంటి ఫీజులు వసూలు చేయరాదని నిబంధనలు ఉన్నప్పటికీ మస్కాపూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఒక్కొక్క విద్యార్థి నుంచి సుమారుగా రూ. 2,000లు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులందరూ కూడా పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన పిల్లలు. కానీ ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఈ పేద విద్యార్థుల నుంచి రూ. 2,000లు వసూలు చేయడం అనేది చాలా బాధాకరం. అదేవిధంగా ఆ పాఠశాలకు మంజూరైన పీఎంశ్రీ నిధులు కూడా పక్కదారికి పట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. కాబట్టి వీటన్నింటి పైన కూడా జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణం విచారణ చేపట్టి, నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల మేము జిల్లా కలెక్టర్‌ను, రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ వారిని కలిసి ఈ విషయంపైన సమగ్ర విచారణ చేయాలని ఫిర్యాదు చేయబోతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, జశ్వంత్ పాల్గొన్నారు.

# వెదురు సాగుకు ప్రణాళికలు



▸▸ కేరళ తరహాలో ప్లాంటేషన్

▸▸ టేకుకు ఇక ప్రత్యామ్నాయంగా

▸▸ జిల్లాలో ఇరవై ఎకరాల్లో మోడల్ ఫామ్

▸▸ ప్రత్యామ్నాయ పంటగా రైతులకు అవగాహన

▸▸ హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో కార్యాచరణ

నిర్మల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): కేరళ రాష్ట్రంలో సక్సెస్ అయిన మిషన్ బంబూ తరహాలో రాష్ట్రంలో కూడా వెదురు సాగును మరింతగా పెంచేందుకే కాకుండా రైతులకు అవగాహన కల్పించేందుకు హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ యాక్షన్ ప్లాన్ చేపట్టింది. ఇందులో భాగంగా నిర్మల్ జిల్లాలోని ముథోల్‌లో మోడల్ బంబూ ఫామ్‌ను ఏర్పాటు చేశారు. ఇరవై ఎకరాల్లోని ఈ ఫామ్‌లో 4 రకాల వెదురు మొక్కలను పెంచుతున్నారు. 2019లో ఏర్పాటు చేసిన ఈ ఫామ్ హౌస్‌లో వెదురు మొక్కలను రైతులకు పంపిణీ చేసేందుకు పెంచుతున్నారు. వెదురును టేకు కలపకు ప్రత్యామ్నాయంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. టేకు కలపకు ప్రత్యామ్నాయంగా వెదురును సాగు చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించనున్నారు. ప్రస్తుతం అటవీ ప్రాంతాల్లో పెరుగుతున్న వెదురును ఇక నుంచి పంట చేలల్లో సాగు చేసే విధంగా హార్టికల్చర్ కార్యాచరణ చేపట్టింది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో బంబూకు భారీగానే డిమాండ్ ఉండడంతో ఎకరానికి 20 నుంచి రూ.25 వేల ఖర్చు కానున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే పంట చేతికి వచ్చిన తర్వాత ఎకరానికి రూ.50 వేలకు పైగా ఆదాయం సమకూరే అవకాశం ఉంటుందని అధికారులు వివరిస్తున్నారు. వెదురుచెట్టు 50 ఏళ్ల వరకు సజీవంగా ఉంటుందని ఈ పంట సాగు చేస్తే రైతులకు మంచి లాభాలు వస్తాయంటున్నారు. చీడపీడల సమస్య ఉండదని కేవలం అగ్ని నుంచి మాత్రమే వీటిని రక్షించుకోవాల్సిన అవసరం ఉంటుందని పేర్కొంటున్నారు. దేశంలోనే కాకుండా విదేశాలల్లో సైతం వెదురుకు ఎక్కువగా డిమాండ్ ఉండడంతో ఈ పంటను ఎగుమతి చేసే అవకాశాలు కూడా ఉంటాయంటున్నారు.

### 20 ఎకరాల్లో ముథోల్‌లో మోడల్ ఫామ్..

జిల్లాలోని ముథోల్‌లో వెదురు మాడల్ ఫామ్‌ను 20 ఎకరాల్లో ఏర్పాటు చేశారు. ఇక్కడ నాలుగు రకాల వెదురు మొక్కలను పెంచుతున్నారు. 12 వేల ఎకరాల్లో బాంబుజా తుల్దా రకం, 1600ల ఎకరాల్లో బాంబుజా బాల్కోవా, 300 ఎకరాల్లో డెండ్రో కళామస్ లాటరీ ఫోరస్ రకం, మరో 300ల ఎకరాల్లో డెండ్రో కళామస్ బ్రాండ్సి రకం వెదురు మొక్కలను ఇక్కడి ఫామ్ హౌస్‌లో పెంచుతున్నారు. 2019 నుంచి ఇక్కడి ఫామ్ హౌస్‌లో ఈ మొక్కల పెంపకం సాగుతోంది. ఈ ఫామ్ హౌస్ నుంచి జిల్లా వ్యాప్తంగా రైతులకు వెదురు మొక్కలను పంపిణీ చేయనున్నారు.

### టేకుకు ప్రత్యామ్నాయంగా...

ప్రస్తుతం టేకు కలపకు భారీగా డిమాండ్‌తో పాటు ధర ఎక్కువగా ఉన్న సంగతి తెలిసిందే. నిర్మాణాల్లో టేకు కలపను ఉపయోగించడం ప్రస్తుతం ఖరీదుగా మారింది. దీంతో ప్రభుత్వం ఆ టేకుకు ప్రత్యామ్నాయంగా వెదురును ఉపయోగంలోకి తేవాలని భావిస్తోంది. దీనికి అనుగుణంగానే అటవీ శాఖ, హార్టికల్చర్ శాఖలతో సమన్వయంగా వెదురు ప్లాంటేషన్‌ను ముమ్మరంగా చేపట్టాలని భావిస్తోంది. ప్రయోగాత్మకంగా ముథోల్‌లో ప్లాంటేషన్‌ను చేపట్టిన అనంతరం ఇక జిల్లా అంతటికి దీనిని విస్తరించాలని భావిస్తోంది.

### జిల్లాలోని కొన్నిప్రాంతాల్లో అనుకూలం..

కాగా జిల్లాలోని కొన్ని ప్రాంతాలు వెదురు సాగుకు అనుకూలంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ప్రస్తుతం జిల్లాలోని ఖానాపూర్, కడెం, పెంబి, దస్తూరాబాద్ అడవుల్లో వెదురు పంట ఎక్కువగా ఉంది. అయితే పంట పొలాలు, తోటలకు సరిహద్దు భూముల్లో కూడా ఇక నుంచి వెదురును పెద్ద ఎత్తున సాగు చేయాలని నిర్ణయించారు. దీని కోసం గానూ అన్ని చోట్ల వెదురు నర్సరీలను కూడా విస్తృత స్థాయిలో పెంచాలని భావిస్తున్నారు.

## సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు చేస్తే కటకటాలే..!

▸▸ ఎస్పీ జానకి షర్మిల హెచ్చరిక



దిలావర్‌పూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సోషల్ మీడియా వేదికలపై ఎవరైనా అనుచిత, ఇతరుల గౌరవానికి భంగం కలిగే విధంగా వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. సోషల్ మీడియాను వినియోగించే ప్రతీ ఒక్కరు బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. వ్యక్తులు, ప్రభుత్వ సంస్థలు, మహిళలు, చిన్నారులు, వర్గాలు, ధార్మిక భావాలు, ప్రభుత్వ అధికారులు మొదలైన వారిపై అనుచిత వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారాలు, అపోహలకు గురిచేసే పోస్టులు పెడితే ఊచలు లెక్కించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. తప్పుడు వార్తలు రాసినా, ఇతరుల ప్రతిష్ఠకు భంగం కలిగించే విధంగా అభ్యంతరకర వ్యాఖ్యలు చేసినా.. వారు శిక్షార్హులే అని హెచ్చరించారు. సామాజిక శాంతి భద్రతలు కాపాడటానికి ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో పోస్టులు పెట్టే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించాలని ఎస్పీ సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పుకార్లను నమ్మవద్దని సూచించారు. సోషల్ మీడియాఓల ఏవైనా అనుమానాస్పద పోస్టులు గమనించినప్పుడు వెంటనే డయల్ 100కు ఫోన్ చేయాలని, లేదంటే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.



వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న శ్రీనివాస్ రెడ్డి

## వరి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెంబి, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మందపల్లి గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే పంట అమ్ముకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సల్ల స్వప్నిల్ రెడ్డి, తహసీల్దార్ లక్ష్మణ్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, ఏఎంసీ చైర్మన్ మాజీద్, సుతారి రమేష్, శంకర్, అశోక్ రావు, తులాల శంకర్, మహేందర్, సీఈవో ఆశన్న, సుంచు శంకర్, ఏఈవో నాగలక్ష్మి, డీటీ శంకర్, రైతులు ఉన్నారు.

## రోడ్డుకు మరమ్మతులు చేయండి



అధ్వానంగా మారిన రోడ్డు

సోన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శాకెర గ్రామం నుంచి కడ్తాల్ గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలతో అధ్వాన్నంగా తయారైంది. ఈ దారి వెంట వెళ్లాలంటే వాహనదారులు ఇబ్బంది పడాల్సి వస్తుంది. అయితే ఇదివరకు పలు మార్లు వాహనదారులు కిందపడి గాయాల పాలయ్యారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టి మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## బాల్య వివాహాలు అరికట్టడం ప్రతీఒక్కరి బాధ్యత

▸▸ నిర్మల్ జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి పిలుపు



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఖానాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): సమాజంలో బాల్య వివాహాలను అరికట్టడం ప్రతీ ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు జ్యోతి, మౌనికలు అన్నారు. మండలంలోని మస్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధక చట్టం - 2006పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ అధికారులు మాట్లాడుతూ... ఆడ, మగ పిల్లలు మేజర్లుగా మారే వరకు వివాహాలు చేయవద్దని సూచించారు. చిన్న వయస్సులో శారీరక, మానసిక ఎదుగుదల తక్కువగా ఉంటుందన్నారు. ఇలాంటి సమయంలో పెళ్లిళ్లు చేసి ఇబ్బందుల పాలు కావద్దని కోరారు. బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే 1098కు గాని 100కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు తొంటి శంకర్, ఉపాధ్యాయులు కుర్ర శేఖర్, జాడి శ్రీనివాస్, వెన్నం అంజయ్య, శోభారాణి, దీప్తి, అంగన్‌వాడీ టీచర్లు రాజమణి, లక్ష్మీ, తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



పార్టీలో చేరుతున్న క్రాంతి చవాన్‌కు కాంగ్రెస్ కండువా వేస్తున్న ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్

భైంసా, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): నియోజక వర్గంలోని కుభీర్,బాసర మండలాల పరిధిలోగల పలు గ్రామాలలోని వివిధ పార్టీలకు చెందిన శ్రేణులు బుధవారం భారీ సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరారు. భైంసాలోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ముథోల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ బోస్లే నారాయణరావ్ సమక్షంలో 450 మందికి పైగా మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కుభీర్ మండల కాంగ్రెస్ ప్రతినిధులు షేక్ బషీర్, పురాంశెట్టి రవి కుమార్, బంకబాబు ఆధ్వర్యంలో యువ నాయకుడు క్రాంతి చవాన్ నేతృత్వంలో సిర్పెల్లి, సిర్పెల్లి తాండ 1,2,3, కస్రా, కస్రా తాండ ప్రాంతాలకు చెందిన 350 మంది వరకు పార్టీలో చేరారు. ఇక బాసర మండలంలోని లాబ్ది, కిర్గుల్(కె) గ్రామాలకు చెందిన వివిధ పార్టీలకు చెందిన 100 మంది శ్రేణులు కాంగ్రెస్‌లో చేరిన వారిలో ఉన్నారు. పార్టీలో చేరిన వారికి ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ కండువా వేసి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు.

### అభివృద్ధి పనులకు రూ1.6 కోట్లు మంజూరు

నియోజక వర్గంలోని తానూర్ మండల పరిధిలోగల వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల కొరకు గాను ప్రభుత్వం రూ.1.6 కోట్ల నిధులు మంజూరు చేసిందని ముథోల్ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్ వెల్లడించారు. భైంసాలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పన, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, ఆలయాల నిర్మాణం, అదనపు నిర్మాణాలు, కమ్యూనిటీ భవనాల నిర్మాణాల కోసం గాను నిధులు మంజూరైనట్లుగా వెల్లడించారు. నియోజక వర్గ పరిధిలో ప్రాధాన్యత ననుసరిస్తూ ప్రగతికి బాటలు వేసేందుకు చర్యలు చేపడుతున్నామని వెల్లడించారు. మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామన్నారు. సమస్యలు వివరిస్తే వాటిని పరిష్కరింప చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్ చంద్రే, అడెల్లి పోచమ్మ ఆలయ కమిటీ డైరెక్టర్ నారాయణరెడ్డి, మిర్జాపూర్ పీఏసీఎస్ మాజీ చైర్మెన్ శ్యాంరావ్ పాటిల్, కుంటాల మాజీ ఎంపీపీ సయ్యాజీ భోజరామ్ పాటిల్, రైతు నాయకుడు గోపిడి ప్రేమ్‌నాథ్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## మహిళా శక్తిని ప్రపంచానికి చాటిన మహనీయులు ఇందిరా గాంధీ



ఇందిరా గాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖానాపూర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : దివంగత భారత ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ మహిళా శక్తిని ప్రపంచానికి చాటి ధీరులుగా చరిత్ర పుటల్లో నిలిచిపోయారని పలువురు వక్తలు కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆమె జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ భారత దేశ అభివృద్ధికి ఇందిరా గాంధీ చేసిన కృషి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యఓఉలు నిమ్మల రమేష్, మాజీ మున్సిపల్ చైర్మన్లు రాజురా సత్యం, అంకం రాజేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కావలి సంతోష్, మేడంపల్లి మాజీ సర్పంచ్ రాజు నాయక్, మండల నాయకులు జంగిల్ శంకర్, జన్నారపు శంకర్, మదిరే సత్యనారాయణ, రాం చిన్న భీమన్న, నడిమెట్ల సురేష్, జూనిఉన్నారు.

## నానో యూరియా వాడకంలో మెలకువలు పాటించండి

● జిల్లా వ్యవసాయాధికారి అంజిప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న డీఏవో అంజిప్రసాద్

కుభీర్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : నానో యూరియా వాడకంలో రైతులు మెళకువలు పాటించాలని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి అంజిప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని సొనారి రైతు వేదికలో రైతులకు నానో యూరియా, డీఏపీ వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి సారిక మాట్లాడుతూ వ్యవసాయం నిత్య నూతనం అందుకే ఎన్నో పరిశోధనలు వ్యవసాయ రంగలో కనిపిస్తున్నాయని అన్నారు. సాదారణ యూరియా గుళకాలు రూపంలో ఉంటే నానా యూరియా ద్రవ రూపంలో ఉంటుందన్నారు. నానో యూరియాలో 4శాతం నత్రజని ఉంటుందని పంట పూత దశ వచ్చినప్పుడు లీటరు నీటికి 4ఎంఎల్ నానో యూరియా కలిపి పిచికారి చేసుకోవడం వల్ల మొక్కకు 80శాతం లభ్యత కలుగుతుందన్నారు. పంట సాగులో పాటించాల్సిన మెళకువలు సూచించారు. ఈ కార్యక్రమానికి భైంసా ఆత్మచైర్మన్ సిద్ధంవార్ వివేకానంద్ హాజరై రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ కార్తిక్, ఏడీఏ వాణి, ఏఈవో నారాయణ రైతు తదితరులు పాల్గొన్నారు.

## దొరికిన మొబైల్‌ను బాధితుడికి అందజేసిన విద్యార్థి



బాధితుడికి మొబైల్ అందజేస్తున్న విద్యార్థి

నిర్మల్ చైన్‌గేట్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : దొరికిన మొబైల్ ఫోన్‌ను బాధితుడికి అందజేసి తన నిజాయితీని చాటుకున్నాడు ఓ విద్యార్థి. నిర్మల్ పట్టణంలోని శాంతినగర్ జర్నలిస్ట్ కాలనీకి చెందిన రాంపెల్లి సాయి స్వరూప్ శ్రీనగర్ కాలనీ వైపు వెళ్తున్న క్రమంలో రోడ్డుపై మొబైల్ ఫోన్ దొరికింది. దొరికిన మొబైల్ ఫోన్‌ను తన వద్ద ఉంచు కోవద్దని ఈ ఫోన్ ద్వారా నగదు లావాదేవీలు, విలువైన సమాచారంతో పాటు భద్రతకు సంబంధించిన సమాచారం ఉంటుందని మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తికి దీన్ని అందించాలని అతడు నిర్ణయించుకున్నారు. మొబైల్ తెరిచి చూసేసరికి స్కీన్ లాక్ ఉండడంతో ఆ వ్యక్తే ఫోన్ చేసేదాక వెయిట్ చేశాడు. అంతలోనే మొబైల్ పోగొట్టుకున్న ఓ ఏఆర్ కానిస్టేబుల్ తన మొబైల్‌కు కాల్ చేయడంతో అతని వివరాలు కనుక్కుని స్వయంగా అతని వద్దకే వెళ్లి దొరికిన ఫోన్‌ను అందజేసి నిజాయితీని చాటుకున్నాడు. పోయిన ఫోన్‌ను తిరిగి ఇచ్చిన సాయి స్వరూప్‌ను కానిస్టేబుల్‌తో పాటు పలువురు అభినందించారు.



మిల్లులో జిన్నింగ్ ప్రక్రియ కోసం తరలిస్తున్న పత్తి నిల్వలు

## జిన్నింగ్ మిల్లుల్లో పత్తి కొనుగోళ్లు ప్రారంభం

భైంసా, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి): జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సమ్మె విరమించిన నేపథ్యంలో బుధవారం జిల్లాలోని జిన్నింగ్ మిల్లులలో పత్తి కొనుగోళ్లు పున: ప్రారంభమయ్యాయి. డిమాండ్ల సాధన, సమస్యల పరిష్కారం కోసం గాను సోమవారం నుంచి జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు నిరవధిక సమ్మెకు దిగారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం వేళలో హైదరాబాద్‌లోని సచివాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావ్, వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేంద్ర మోహన్, సీసీఐ సీఎండీ లలిత్ కుమార్ గుప్తాలు తెలంగాణ రాష్ట్ర కాటన్ అసోసియేషన్ ప్రతినిధులతో నిర్వహించిన చర్చలు ఫలప్రదమయ్యాయి. దీంతో జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు సమ్మెను విరమించినట్లు ప్రకటించి బుధవారం నుంచి కొనుగోళ్లను చేపట్టాయి. ఈ క్రమంలో ఆదివారం నుంచి కొనుగోళ్లు లేక బోసిపోయిన జిన్నింగ్ మిల్లులు బుధవారం కొనుగోళ్లు ప్రారంభమైన నేపథ్యంలో సందడిగా కనిపించాయి. ప్రధానంగా సీసీఐ కేంద్రాలున్న జిన్నింగ్ ఫ్యాక్టరీల్లో కొనుగోళ్లు జోరుగా కొనసాగాయి. జిల్లాలో 16 జిన్నింగ్ మిల్లులు ఉండగా ఇందులో 9 జిన్నింగ్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో భైంసాలో 6, నిర్మల్, కుభీర్, సారంగపూర్ కేంద్రాల్లో ఒక్కో జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఉన్నాయి.

## వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

సోన్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గంజాల్, జాఫ్రాపూర్, కడ్తాల్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు తమ దిగుబడులను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే విక్రయించి, మద్దతు పొందాలన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు




ముగ్గుల పోటీల్లో పాల్గొన్న విద్యార్థినులు

నిర్మల్ రూరల్, నవంబరు 19 (ఆంధ్రజ్యోతి) : 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా మహిళలు, విద్యార్థినులకు బుధవారం పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో రంగోలి, ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇందులో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రంథాలయ అధికారులు పి.విజయ, రాథోడక్ష మోహన్ సింగ్, కట్కం సంజీవ్ రెడ్డి, లింగరాజు, భోజన్న, లెనిన్, శంకర్, రికార్డు అసిస్టెంట్, విద్యార్థినులు పాల్గొన్నారు.